వేదుల శకుంతల

# వింత జీవులు

నాకిష్టం లేకపోయినా - డాక్టర్‌కి చూపించి కళ్ళజోడు పెట్టించేరు. దానివల్ల నాకు తరచువచ్చే తలనొప్పి మాత్రం తగ్గలేదు - ఆ విషయం నాన్నకి చెప్తే మళ్ళీ ఏ మందులు తాగిస్తారో అని భయం. అందుకని అమ్మ యధావిధిగా నాకు పెట్టే భోజనంలో తగినంత జ్ఞాగ్రత్తలు తీసుకుంటూనే, నాన్నకి తెలియకుండా గుట్టుగా వుంచేది. నాకు ఉపయోగంలేని కళ్ళజోడును తీసేయాలని అనుకున్నా నాన్న తిట్లు భరించలేక - ఉంచేసుకున్నాను. అప్పటికి నేను హైస్కూలు స్టూడెంట్‌నే!

ఇప్పుడు జూనియర్ కాలేజీలో సీనియర్ లెక్చరర్‌ని! అందమైన సునందకి భర్తని! ఇప్పటికీ నాకు తలనొప్పి వస్తూనే వుంటుంది...అయినా కళ్ళజోడు తియ్యలేదు. నాన్న తిట్తారన్న భయం ఏనాడో పోయింది! అలవాటైపోయికాదు...కానీ పెళ్ళైన కొత్తలో..."మీకు ఆ కళ్ళజోడు ఎంత అందంగా వుందండీ!" అని సునంద నాకో సర్టిఫికెట్ ఇచ్చేసింది! ఆ సర్టిఫికెట్ ఎంత విలువైందీ!!



అందుకని నాకు ఏవిధమైన ఉపయోగం లేకపోయినా - కళ్ళజోడు తీసేయలేదు. తలనొప్పి వచ్చినప్పుడల్లా 'ఈరోజు ఏం తిన్నానా?' అని నెమరువేసుకోవడం మాత్రం అలవాటైపోయింది!

నా ఫ్రెండ్స్ చాలామంది ప్రతి చిన్న విషయానికి టాబ్లెట్లు మింగుతూ వుంటారు. నా కెందుకో టాబ్లెట్లు అంటే ఎలర్జీ! ఏ బాధనైనా భరించి... తగ్గిపోయేవరకు ఓర్చుకుంటాను.

'ఇంతకీ ఈరోజు ఏం తిన్నానూ?' అని గుర్తు తెచ్చుకుంటూ హోటల్ నలుమూలలు కలియ చూసేను, రకరకాలపదార్థాలు కనబడుతున్నాయి. నా ఎదురుసీట్లో కూర్చున్న గళ్ళబుష్‌కోటు అప్పుడే సర్వర్ తెచ్చి పెట్టిన వేడివేడి మిరపకాయ బజ్జీలు ఆత్రంగా అందుకుని కసపస నములుతూ మధ్యమధ్య చట్నీలో నంజుకుంటున్న ఆ ధోరణి చూసేసరికి ఠక్కున గుర్తు వచ్చింది—

ఈవేళ చిదంబరంగారి భార్య - ప్లేటునిండా ఆలుబజ్జీలు...వంకాయకూర, గోంగూరపచ్చడి... సేమ్యాపాయసం...లాంటివన్నీ పెట్టి - వాళ్ళ ద్బాయి పుట్టినరోజనీ... ...కుండా తినమంది! గుమ్మంలో ఆవిడ పెట్టిన వారం రోజుల్నుండి నేమో - జిహ్వ రుచివచి ... పురాపుర మంటూ - సరిగ్గా ఇదిగో ఈ గళ్ళబుష్‌కోట్‌వాలాలాగే ప్లేటు అందుకున్నాను. అడ్డుపెట్టడానికి ఇంట్లో అమ్మగానీ, సునందగానీ లేకపోవడంతో - ప్లేటంతా ఊడ్చుకుని మరీ తినేసేను - రోజూ ఆవిడ ఇలా పెడ్తే ఎంత బాగుండునని కూడా ఆశపడ్డాను. ఇదిగో వాటి ఫలితమే...ఈ తలనొప్పి!! సెనగపిండి అరగలేదు. పూనెకారుతున్న వంకాయ పైత్యం చేసింది. ఇంకానయం! రోజూ ఇలా తిన్నానంటే... కాలేజీకి సెలవుపెట్టి ఆస్పత్రిలో చేరాల్సిందే!!

యాత్రాస్పెషల్‌లో అమ్మ నాన్న అంతా చుట్టి రావడానికి - వెళ్ళింది. అత్తగారు తిరిగి వచ్చేసరికి మనుమణ్ణి అందించాలన్న తాపత్రయంతో సునంద పుట్టింటికి వెళ్ళింది! సవాలక్ష వార్నింగ్‌లతో తను వచ్చేవరకు తీసుకోవలసిన జాగ్రత్తలన్నీ - వారానికో రిజిష్టర్ కవరు చొప్పున రాస్తాననిచెప్పి - అప్పుడే ఓ పార్సిల్ అంతకక్ష పంపించిందని కూడా!

యాత్రల్లోవున్నా... అడ్రస్సులు రాయించి పట్టుకెళ్ళిన కవర్లలో - 'నేను తిరిగి వచ్చేవరకు సి

'ఆరోగ్యం జాగ్రత్త నాయనా!'- అనే వాక్యం ఇంజెక్షన్‌లా నింపి — నాల్గు రోజులకొకటి చొప్పున అమ్మదగ్గరనుంచి ఉత్తరాలు వస్తూనే వున్నాయి!

అయినా నా జిహ్వాచాపల్యం నన్ను లొంగదీసింది! ఊరిస్తూ తింటున్న ఈగళ్ళబుష్కోటు వరుస చూస్తుంటే—నాకు తలనొప్పి మరీ ఎక్కువైంది. గబగబా లేచి బయటికి వచ్చాను.

ఎక్కడికి వెళ్ళాల్సిన స్థితిలో లేను. రిక్షాఎక్కి తిన్నగా ఇంటికి చేరేను...తాళంతీసి కాళ్ళూచేతులు కడుక్కుని మంచంమీద వాలేను...

మెలకువ వచ్చేసరికి...ప్రక్క కాంపౌండులో నుంచి చిదంబరంగారి కంఠం తారస్థాయిలో వినబడుతోంది !

"మళ్ళీ ఇంకోసారిలా పుట్టినరోజంటూ పిండి వంటలు చేసేవంటే—చంపేస్తాను! డబ్బు తగలేయడానికి కాకపోతే ఎందుకీ వేడుకలు? నాకు చెప్పకుండా నీ బోడిపెత్తనాలు వెలగబెట్టకు! సరికే పోగులు పెట్టాను!—" ఎంత సేపటినుంచి ఎన్నెన్ని కేకలు పెట్టేరోగానీ— ఆ స్వరంలో ఉగ్రరూపం... బాగా తెలుస్తోంది.

బహుశా భార్యనే అయివుండాలి!

ఆ ఇల్లాలినుండి జవాబు ఏమీ వినబడలేదు! కిమ్మనకుండా భరిస్తున్నట్టుంది!

అయినా ఇదేం మనిషి?!

కొడుకు పుట్టినరోజు చేయవద్దనే తండ్రి వుంటాడా? పరమ పీనాసిరకం అయివుండాలి! ఆ కొడుకు ఈ తిట్లన్నీ వింటే ఎంత బాధపడతాడూ? పౌరుషం వచ్చి మళ్ళీ జన్మలో పుట్టినరోజుపండుగ చేసుకుంటాడా? ఈ సమయంలో వాడు ఇంట్లో లేకపోవచ్చును— ఇంతకీ. అసలు ఏ కొడుకు బర్త్‌డేయో? వరండాలో కూర్చుని పుస్తకమేదో ముఖానికి అడ్డుగా పెట్టుకుంటాడు — పద్నాలుగు పదిహేను సంవత్సరాలుంటాయి వాడిదే అయివుంటుంది—అనుకున్నాను.

వాళ్ళని గురించిన వివరాలు నాకు అంతగా తెలియవు! వాళ్ళు ఆ పోర్షన్‌లో దిగి వారం కూడా కాలేదు. ఇంట్లో ఆడవాళ్ళు లేకపోతే ఇరుగు పొరుగు వార్తలేమీ తెలియవు! అంతకీ పాపం, మా మల్లమ్మ కొన్ని వివరాలు సేకరించి నేను వినకపోయినా...ఇళ్ళు తుడుస్తూనో బట్టలు ఆరవేస్తూనో...నా చెవిలో పడేటట్టు...చెప్తూనే వుంది!

అమ్మకానీ, సునందకానీ వుంటే ...మల్లమ్మ మరెన్నో చేరవేసి వుండేది. ఇంతకీ నా చెవిలో పడిన వివరాలతో నేను గ్రహించిదల్లా—చిదంబరం గారికి ఇద్దరు మగపిల్లలు...ఒక ఆడపిల్ల. ఆయన ఒక పెద్ద కంపెనీలో సూపరెంటెండెంట్ హోదాలో వున్నాడు. కానీ వాళ్ళకి పనిమనిషి అక్కర్లేకుండా - ఆయన భార్య, కూతురు కలిసి ఇంటి పనంతా చేసుకుంటారు. రోజు తొమ్మిదిన్నర కల్లా కంపెనీ కారు వచ్చి ఆయన్ని ఆఫీసుకి తీసుకెళుతుంది. ఇక వాళ్ళు తీసుకున్నది ఇండిపెండెంట్ హౌస్! మొత్తంఇల్లంతా వాళ్ళే వుంటారు! బాగానే వుంది-ఉద్యోగపు దర్జాకి తగిన విధంగానే ఇల్లు తీసుకున్నారు. కానీ పనిమనిషిని వద్దంటే? ఒక వేళ వాళ్ళకి శుచీ శుభ్రత ఎక్కువేమో? స్వయంగా చేసుకుంటేగానీ నచ్చదేమో అనుకున్నాను.

నేను — చిదంబరంగార్ని నాలుగైదుసార్లకి మించి ఈ వారం రోజుల్లో చూడలేదు. మంచి పర్సనాలిటీ! నల్లగా వున్నా చాలా గంభీరంగా కనిపించేరు! అందుకు పూర్తి విరుద్ధంగా వుంది ఆయన భార్య! సన్నగా పొట్టిగా పాలిపోయినట్టుంది. వాళ్ళకీ, మాకూ వున్న కాంపౌండుగోడ ఎత్తు చాలా తక్కువ. అందువల్ల వాళ్ళ సందు మా సందు చెట్టా పట్టా లేసుకున్న అక్కచెల్లెళ్ళలా చాలా దగ్గరకి వుండి - ఆ ఇంట్లోవి ఈ ఇంట్లోకి ఈ ఇంట్లోవి ఆ ఇంట్లోకి కనబడుతూ వుంటాయి! ఆవిడ పేరు జగదీశ్వరి అని మా మల్లమ్మ కనుక్కుంది. నేను ఆవిణ్ణి చూస్తున్న ప్రతిసారీ మంచి ఖరీదైన జరీ చీరలోనే కనిపించింది!

అంటే ఆర్థికంగా లోటులేదు. కాగా 'వునన వాళ్ళే' అని చెప్పుకోవాలి!

మరి ఇప్పుడు చిదంబరం చిందులు ఎందుకో... అర్థంగాక-పత్తి 'డబ్బుపితలాట' కాబోలు అని ఒళ్ళు మండింది నాకు! ఆయన ఏడుపు అలా వుండబట్టే-తిన్నది అరగక నాకీ తలనొప్పి కూడావచ్చినట్టుంది. ఆ తిట్లు నన్నే తిడుతున్నట్టు-గిల్టీగా ఫీలయ్యాను! ఇక వచ్చినా ఏదీ వాళ్ళింట్లోంచి తీసుకో కూడదనుకున్నాను-అయినా నా మనసుకి ఏదో వెలితిగానూ, తప్పుచేసినట్టేవుంది!

ఒక్క క్షణం ఆలోచించి చటుక్కున మంచం దిగేను. పావుగంటలో తయారై ఇంటికి తాళంవేసి బజారుకెళ్ళేను— మరొక గంట తర్వాత— నా చేతిలో స్వీట్‌ప్యాకెట్, ఓ చక్కని డైరీతో మొదటిసారిగా చిదంబరంగారిఇంట్లో కినడిచాను..

వరండాలో మూలగావున్న కుర్చీలో కూర్చుని రంగుకాయితాన్ని అట్టగా వేసిన ఓ పెద్ద పుస్తకాన్ని ముఖానికి అడ్డంగా పెట్టుకుని ఆ అబ్బాయి అక్కడే వున్నాడు.




### రహస్యం ?


"మీకు డెభ్భై ఏళ్ళొచ్చినా బట్టతల రాకపోవడానికి కారణం" ఆత్రుతగా అడిగేడు ఆనందరావు.

"నేను చిన్నప్పటినుంచీ విగ్గే వాడుతున్నాను. ఎందుకంటే నేను పుట్టినప్పటికే నాకు బట్టతల" చావు కబురు చల్లగా చెప్పేడు పరమానందరావు.

రేమిళ్ళ
హైదరాబాద్

"మళ్ళీ ఇంకోసారిలా పుట్టిన రోజంటూ పిండి వంటలు చేసేవంటే—చంపేస్తాను! డబ్బు తగలేయడానికి కాకపోతే ఎందుకీ వేడుకలు? నాకు చెప్పకుండా నీ బోడిపెత్తనాలు వెలగబెట్టకు! సరికి పోగులు పెట్టాను!"






పాపం! తండ్రి కేకలు విన్నాడా? చిన్నబుచ్చుకున్నాడేమో? లేకపోతే బర్త్‌డేనాడు కూడా... బయటికి వెళ్ళకుండా ఇలా ముడుచుకుని ఇక్కడ కూర్చోవడమేమిటీ ??

"హల్లో! మెనీ హాపీ రిటర్న్స్ ఆఫ్ ది డే!" - అంటూ దగ్గరికి వెళ్ళేను.

పుస్తకం క్రిందకిదించి నా వైపు చూసి నవ్వేడు ఆ కుర్రాడు. ముందుకుచాపి అందించబోతున్న స్వీట్‌ప్యాకెట్‌ని షాక్ తగిలినట్టు తక్కువ వెనక్కి లాక్కున్నాను.

అనుకోకుండా తలమీద బలమైనదెబ్బ పడితే??! తల దిమ్మెక్కినట్టయింది !!

నేను ఊహించని స్థితి! నరాలన్నీ విపరీతమైన అదురులో శరీరాన్ని నిలపలేకపోయాం లేదు—

"ఏందిదీ? చిన్నత్తులా? అమ్మో నాకేతే!తే!"

ఆ కుర్రాడు కుర్చీలోంచి లేచి నా చేతిలో ప్యాకెట్ లాగేసుకున్నాడు. "ఎవర్రా?" అంటూ జగదీశ్వరమ్మ లోపలినుంచి వచ్చింది.

"మీరాబాబూ? ఏమిటీ ఏదో తెచ్చినట్టున్నారూ? ఓహో స్వీట్సా? లోపలికెళ్ళి తినరా! కూర్చో బాబూ! ఆఫీసునుంచేనా రావడం?" ఆవిడ పలకరింపులకి తెప్పరిల్లి-నా స్వప్రపంచంలో పడ్డాను. గోడవారగావున్న సోఫా కం బెడ్ మీద చతికిలబడ్డాను. ఆవిడేదేదో అడుగుతోంది. మల్లమ్మ ద్వారా తెలుసుకున్న మా ఇంటివిషయాలు ముచ్చటిస్తోంది! యాంత్రికంగా సమాధానాలు చెప్తున్నానేతప్ప- నా మెదడు 'షాక్' నుంచి పూర్తిగా బయటపడలేదు—

ఆ కుర్రాడు నేను ఊహించినట్టు పధ్నాల్గు, పదిహేనేళ్ళవాళ్ళాలేడు-ముఖం బాగా ముదిరి—కాళ్ళు చేతులు పీలగా...ఎరువు సరిగా లేకపోతే ఎదగలేని చెట్టులా వున్నాడు.-టీనేజ్‌లో మాత్రం లేడు-నత్తిమాట, వెర్రితనప్పు!! వాడి చేతిలోంచి క్రిందపడ్డ పుస్తకం వైపు చూసేను-చిన్నపిల్లల బొమ్మల పుస్తకం అది!

నా మనస్సులో చిన్నగా నిట్టూర్చుకున్నాను.

శుభాకాంక్షలు తెలిపేక-ఈ అందమైన డైరీ ఇవ్వాలనుకున్నాను. "జీవితంలో అమూల్యమైనవే దీనిలో రాసుకుని-ఆసంతృప్తి కలిగించేవి, అనవసరమైనవి-మరచిపోయి - నిత్య వసంతంలా నీ

జీవితాన్ని వికసించనియి!" అని ముందు పేజీలో రాసిన అక్షరాలవంక శూన్యంగా చూస్తుండిపోయాను-

"ఉండు బాబూ కాఫీ తీసుకువస్తాను" ఆవిడ లేచింది.

"అహా! వద్దండి నేను ఇప్పుడే తాగేను. అర్జెంటుగా ఓ ఫ్రెండ్ దగ్గరికి వెళ్ళాలి! మీ బాబుకి స్వీట్సు ఇద్దామనే వచ్చాను, ఇంతకీ ఇప్పుడు ఎన్నో సంవత్సరం వచ్చిందండీ?" ఎంత మామూలుగా అడుగుదామన్నా...మాట తడబడుతూనే వచ్చింది నాకు.

"వాడికా? ఇరవై రెండు వచ్చింది! పన్నెండు సంవత్సరాల వరకు-ఏ-యేటికాఏడు ఎదుగుదల కనిపించింది బాబు-కానీ తర్వాత నుంచి ఇక అలాగే వుండిపోయేడు!" అతి మామూలుగా ఆవిడ చెప్పింది.

"మరి డాక్టర్స్‌కి చూపించక పోయేరా?"

"అయ్యో! ఎందుకు చూపించలేదూ? రెండేళ్ళ క్రితం వరకు మేము చేయించని వైద్యం లేదు నాయనా! కానీ ఫలితం మాత్రం ఏమీ కనిపించలేదు-"

"పోనీ చదువు..." పిచ్చి ప్రశ్నలా మరొకటి వేసేను.

"అక్షరాలు గుర్తు పట్టాడు గానీ... రాయలేడు..." నిర్వేదనగా ఆమె పలుకుతున్న తీరుకి, నేను తట్టుకోలేకపోతున్నాను.

"అమ్మా! అన్నీ తినేసేను" అంటూ నేను తెచ్చిన పెట్టెడు స్వీట్సు పది నిముషాల్లో తినేసి-రెండు అట్టముతల్ని చిదతల్లా చేసి భజన చేస్తూ-ఆ కుర్రాడు బయటికి వచ్చాడు.

"అదేంటి? అందులో బొమ్మలుంటాయా?" నా చేతిలో డైరీవైపు చూస్తు అడిగేడు.



నా గొప్పకాదు

"అంత పెద్ద రాయి నెత్తిమీద పడినా మీకు దెబ్బ తగల్లేదు — కారణం?" అడిగేడు ప్రక్కనున్న వ్యక్తి భానుమూర్తిని. "ఆ గొప్ప నాదికాదు. అప్పడాల కర్రతో నా బుర్రకు అలా ప్రాక్టీస్ నిచ్చిన మా ఆవిడిది" అనేసి, చకచకా ముందుకి నడిచేడు భానుమూర్తి..

రేమిళ్ళ
హైదరాబాద్

"కాదులే అది బాబుగారి ఆఫీసు పుస్తకం ముట్టుకోకూడదు తప్పు!" జబ్బు పట్టుకుని నా దగ్గరకి రానీయకుండా ఆపి-"ఇదిగో అక్క నీకు పాయసం ఇస్తుంది వెళ్ళి తాగు!" అంది ఆవిడ.

అట్ట ముక్కలు రెండూ కిందపారేసి-ఇంట్లోకి వెళ్ళేడు ఆ కుర్రాడు-పది రూపాయల స్వీట్సు పది నిముషాల్లో ఖాళీచేసి మళ్ళీ పాయసంకోసం ఆశపడుతున్న- ఈ వెర్రితనపు కుర్రాడికా నేను ఈ డైరీ ఇవ్వాలనుకున్నది ?? కడుపులో దేవినట్టయి లేచి- "వస్తానండి- మీ వంటకాలు బాగున్నాయి. మీ ప్లేటు మా మల్లమ్మతో పంపిస్తాను" అనేసి గబగబా గేటు వైపుకి నడిచేడు.

తాళం తీసి ఇంట్లోకి వచ్చి గ్లాసుడు మంచినీళ్ళు తాగి డ్రాయింగ్ రూమ్‌లో కూర్చున్నాను.

గంటన్నర క్రితం చిదంబరం గారి కేకలకి సందంతా అదిరిపోయింది! ఆయన కొడుకు వింటే ఎంత అభిమానపడతాడో అనుకున్నాను. ఆయన్ని పత్తి డబ్బు తక్కువ మనిషిలా- కఠినాత్ముడిలా తలచేను-కానీ ఇప్పుడెందుకో - నాకు చిదంబరం గారి కోపం సరిఐనదేమో అనిపిస్తోంది!!!

అకస్మాత్తుగా నాకు సునంద గుర్తు వచ్చింది!

భగవాన్! పుట్టబోయేబాబుని... ఎలాచేస్తావ్?- వొణికిపోయేను! పేపర్లలో చూసే వింత శిశువులు...విడ్డూరాలు... వింత జీవాలు...కళ్ళ ముందు గిర్రున తిరుగేయి !! కళ్ళు మూసుకుని కనిపించని దేవుణ్ణి-ప్రార్థించేను.

ఆ రాత్రి నా బెడ్ రూమ్ తలుపులు మూసి నా పడక డ్రాయింగ్ రూమ్‌లోకి మార్చుకున్నాను...ఎన్నో కూపీలు తీయగల మల్లమ్మ

కూడా నాకు ఆ కుర్రాణ్ణి గురించి చెప్పలేదంటే- దానికి కూడా తెలిసివుండదు! నిజమే మరి-వాడు బయటికే రాకపోతే ఎలా తెలుస్తుంది—

మర్నాడు నేను కాలేజీకి తయారవుతుండగా-సుడిగాలిలా దూసుకు వచ్చింది మల్లమ్మ!

"అయ్ బాబు! మీకు ఓ ఇసయం సెప్పాలండి! సున పక్కింటి సిన్నబ్బాయిగోరండీ....."

"నాకు తెలుసులె మల్లమ్మా"

"ఏటీ తెలుసో? ఎప్పుడు మూసేరు బాబూ? నాను ఇప్పుడు పత్రం ఇచ్చి రానికి ఏల్తినాను! అట్టాగున్నాడు ఆ పిల్లోడు?"

"ఇదిగో మల్లమ్మా! తప్పు అలా అనకు భగవంతుడు దయ అలావుంది."

"అంతే లెండిబాబూ!" టపటప లెంపలు వాయించుకుంది.

ఆ తర్వాత రకరకాల వ్యాఖ్యానాలతో పాప పుణ్యాల్ని గురించి విశదీకరిస్తూ పనిపూర్తిచేసి, "బాబూ ఓపది రూపాయలుంటే ఇవ్వండి, బియ్యం కావాలి! మా వోడికి ఇంటి ఊసుపట్టదు సంపాదన అంతా తాగేసి - మత్తుగా - తొంగుంటాడు. సంసారంతో ఆడికి సంబంధం లేదంటాడు-ఏటి సెయ్యను? నాకు తప్పదు గదా?" అని నాదగ్గర పది రూపాయలు పట్టుకెళ్ళింది!

సునంద వుంటే ఇవ్వనియ్యదు. "ఎనిమిది మంది పిల్లలకి తండ్రికదా? సంసారంతో సంబంధం లేకుండానే బతుకుతున్నాడా?" అని మల్లమ్మని దులపరిస్తుంది! 'ఆడు' అందుకు తప్ప మరెందుకూ కొరగాడని - మల్లమ్మ వెనకేసుకొస్తుంది... 'మనిషా? మృగమా?' అని సునంద తిట్టే 'రెండూ కలిసిన జీవం అండి' అని నవ్వుతుంది మల్లమ్మ!—

అది నవ్వుతూ చెప్పినా...అమ్మ జాలిపడి పది రూపాయలు ఇచ్చేస్తుంది!— అలాంటి సంఘటనలు తరుచుగా జరుగుతుంటాయి...

క్లాసులో పాఠం చెప్తున్నాను...

"ఒబీలియా కాలనీ" ఆకారమంతా చెట్టులా వున్నా...నీళ్ళలో కదిలేకగల జీవం... సూక్ష్మ జీవుల్ని ఆహారంగా తీసుకుంటుంది..."సీరియస్‌గా వింటున్నారు పిల్లలు...సీనియర్‌ని గనుక - గడగడా చెప్పుకుపోతున్నాను... కానీ... మనసు మాత్రం...అర్థంలేగా...ఆలోచిస్తూ... మనుష్యులతో ముడిపెట్టోంది... పాఠంలోని అంశాల్ని మనస్తత్వాలతో పోల్చడం, సైన్సు లెక్చరర్లు చేస్తారో లేదో గానీ నా ఊహలు ఎప్పుడూ సాగుతూనే వుంటాయి! గంట అయిపోయింది—



### భవిష్యత్తు కార్యక్రమం

"మీ పార్టీవారికి ఇకముందు మీటింగులలో చెప్పుల దండలు పడకుండా ఉండాలంటే, మీరు భవిష్యత్తులో ఎలాంటి కార్యక్రమాలు చేపట్టదలిచారు?" ప్రశ్నించాడు పత్రికా విలేకరి మంత్రిని.

"చెప్పుల ధరలు పెంచుతాం" టక్కున జవాబిచ్చాడు మంత్రి.

సి. హెజ్. నర్సింహులు
వెల్తి

"ఏమిటి మహాశయా? స్వయంపాకమా? సర్వారాయుడి ఆతిధ్యమా? మీ అమ్మగారు ఎప్పుడు వస్తారూ?" అంటు భుజంతట్టేడొక మిత్రుడు.

"హోటల్-కూడే!"

"ఉహూ! ఆడంగులు లేని ఇల్లుకదా? రాత్రి చతుర్ముఖపారాయణం వేద్దామా?"

"సారీ! నాకు పేకముక్కలు పట్టుకోడంకూడా రాదు- ఆ సరదా కూడా లేదు—"

"ఏం మనిషివయ్యా? పేక ఆడని నీవూ ఒక మగాడివే?" అంటూ జోకేడు... మిత్రులంతా ఘొల్లుమన్నారు. నిన్న ఈ సమయంలో తలనొప్పితో అవస్థపడ్డాను. ఇవాళ కొలీగ్స్‌మధ్య కులాసాగా నవ్వుతున్నాను...ఆ రోజంతా అలాగే గడిచిపోయింది!

* * *

మరోవారం గడిచిపోయింది.

ఈ వారంలో సునంద దగ్గరనుంచి రెండు- అమ్మనుండి రెండు- మొత్తం నాల్గు ఉత్తరాలు యథావిధిగా అందుకున్నాను. మల్లమ్మ మరికొన్ని వివరాలు సేకరించుకుని వచ్చింది. వాళ్ళమ్మాయి పేరు భారతిట! వాళ్ళ పెద్దబ్బాయి పెళ్ళైందిట. కానీ కోడలు అత్తవారింటికి రాదుట!

"అదేంటి బాబూ? కాపరం సేసుకోదా?"

"ఇదిగో మల్లమ్మా! వాళ్ళ గొడవ నీకెందుకు? నీ సంగతి నువ్వు చూసుకో!" అని కసిరేను...

"నిజమే బాబూ! మాఇంటోడితో మాకట్టంవచ్చిపడ్డది బాబు! ఆడిలోకమే ఆడిది! నాను, పిల్లలు ఏమైపోయినా పట్టించుకోడు - ఏటో? ఓ ఐదు రూపాయిలు ఇయ్యండి బాబు. జీతంలో ఇరగ్గొయ్యండి!" అంటూ తీసుకుపోయింది.

అమ్మ, సునంద లేకుండా-అప్పుడే పదిహేను రోజులు గడిచిపోయాయి! మొదట రెండు మూడు రోజులు ఇంట్లో బెంగగా...దిగులుగా అనిపించినా అలవాటైపోయింది. మామూలుగా బెడ్‌రూమ్‌లోనే పడుకుంటున్నాను—

ఒకరోజు ఫ్రెండ్స్ బలవంతంమీద సెకండ్ షో చూసి వచ్చి పడుకున్నాను. చాలా సేపటి వరకు నిద్రపట్టలేదు. లేచి సిగరెట్ వెలిగించి— కిటికీ దగ్గర నిల్చున్నాను...ఇంతలో చిదంబరం గారి ఇంటి పక్క తలుపు తెరుచుకుని ఓ ఆకారం బయటికి వచ్చింది. మెల్లగా తలుపుమూసి సందులోకి వస్తోంది ...నేను వెనక్కి జరిగి నుంచున్నాను...బాతురూమ్‌లువున్నా-రాత్రిపూట ఇలా బయటికి వచ్చే పద్ధతి కొందరికి వుంటుంది! బహుశా చిదంబరంగారో ...కొడుకో అయి వుంటారు...అనుకున్నాను.

కానీ రెండు మూడు నిముషాల తర్వాత ఓ ఆడ కంఠం అతి దీనంగా...వినిపించింది. ఆశ్చర్యంగా కిటికీ తలుపు చాటుకి నక్కి వింటున్నాను...

"రాజా...నన్ను క్షమించవూ? నేను ఏం చేయను? నాకు మా నాన్నంటే చచ్చేభయం! పోనీ నువ్వైనా ధైర్యంగా మా నాన్నతో పోట్లాడకూడదా? రాజా...ఎందుకిలా చేసేవు? ఎందుకు చచ్చిపోయేవు రాజూ? సరిగ్గా ఇదే రోజున ఆత్మహత్య చేసుకున్నావు. అప్పుడే రెండేళ్ళైపోయింది రాజూ ప్రతి ఇరవై తారీఖున నేను నీకోసం ఏడుస్తున్నాను! నీ ఆత్మశాంతించాలని! ఇంతకన్నా నేనేమి చేయగలను చెప్పు! - పాపం! మాఅన్నయ్యని చూసేవా? వదిన వాణ్ణి వదిలేసి వెళ్ళింది గదా? ఏడుస్తున్నాడు-వాడికి అవిడమీద చాలా ప్రేమ! కానీ మరి అన్నయ్యలో ఏ లోపంవుందో? వదిన వాడితో బతకలేనని వెళ్ళిపోయింది! పోనీ నువ్వు మా వదినలా నన్ను మరచిపోయి-చక్కగా మరొక అమ్మాయిని పెళ్ళి చేసుకోలేకపోయావా? అయ్యో రాజూ! ఎందుకు చచ్చిపోయావు రాజూ?

నాకోసం చచ్చిపోయావా రాజూ? నన్ను క్షమించు రాజూ!!"

చంటిపిల్లలా జాలిగా ...నిస్సహాయంగా... ఏడుస్తున్న ఆ సన్నని స్వరం భారతిదని తెలుస్తోంది!

చకితుణ్ణయిపోయాను!!

ఏమిటీ? ఈ భారతిని ప్రేమించి పెళ్ళి చేసుకోవాలనుకున్న రాజు చచ్చిపోయాడా? చిదంబరం



ఘ్గార్ని ఎదిరించలేకనా? అందుకని ఈ అమాయకు రాలు... సరిగ్గా ఆ తారీఖున ఇలా రాత్రిపూట ఒంటరిగా దుఃఖించి అతని ఆత్మశాంతికోసం ప్రార్థిస్తుందన్నమాట!!

ఎంత విడ్డూరం ?!

-తలుపు తీసుకుని వెళ్ళి ఓదార్చనా ? ఊహూ! ఆ పిల్ల బెదిరిపోతుంది! ఇంటో వాళ్ళకి కూడా తెలియకుండా రహస్యంగా ఇలా రోదిస్తున్న సంగతి- పరాయి వాడిని నాకు తెలిసిందంటే- మళ్ళీ అదో అపవాదు! అయ్యో భారతీ! లేత కొమ్మ లాంటి నీ హృదయం ఎంత రెపరెపలాడుతోం దమ్మా ? నాకు కాలేజీల్లో నీ వయసువాళ్ళు చాలా మంది స్టూడెంట్సు వున్నారు- కానీ మరి ఇంత ఫీలింగ్, బేల, అమాయకత్వంలో లేరమ్మా !అయ్యో నువ్వా ఇంట్లో పుట్టడమే నేరం !-

నా సంకోభాన్ని ఎలా తెలియచేయాలో అర్థం గాక విలవిలలాడుతూనే వున్నాను... ఆ భారతి ఎప్పుడు వెళ్ళిపోయి తలుపేసుకుందో తెలియదు.

నాకు చిదంబరం గార్ని చంపి పారేయాలన్నంత కోపం వచ్చింది. ఎంత కఠినాత్ముడు ? రాక్షసుడు! ఆకారానికి తగిన బుద్ధులే వున్నాయి ! అమాయక మైన భార్యా బిడ్డల్ని ఉసురుపెట్టి ఏడ్పిస్తున్నాడు.

ఆయనంటే అసహ్యం- కసి- ఏదో చెయ్యా లన్నంత ఉద్రేకం నన్ను ఊపేస్తుంటే- సిగరెట్ కిటికీలో నుంచి విసిరి-మంచం మీద విసురుగా వాలిపోయేను! నిద్రపట్టుందా ? అదే నాకు సంబం ధించిన వాళ్ళైతే అప్పటికప్పుడే ఎడాపెడా చెంపలు వాయించి-ఇష్టంవచ్చిన తిట్లు-త్టి ఇంకా ఏంచేసినా చెయ్యవచ్చును. కాని...ప్చ్ ! ఆయన ఎవరు ? నే నెవరు ?!

అయినా సాటి మానవుడిగా... ఆయనకి బుద్ధి చెప్పాలని నిర్ణయించుకుని- ఎలాగో నన్ను అదు పులో పెట్టుకున్నాక-అప్పుడు నిద్రపట్టింది !

దబదబా తలుపులు బాదుతున్నమల్లమ్మని తిట్టు కుంటు లేచేను. 'ఏటి బాబూ ? ఇయ్యేల ఇంత పొద్దు ఎక్కిపోనాది, ఇంకా లెగ నేదా?'- అంటూ అదరా బాదరా చీపురు అందుకుని- "పాపం ! మన పక్కింటి అమ్మగారు పొద్దున్నే బాత్రూంలో జారిపడ్డాదంట- కాలు ఇరిగిందో ఏటో... ఆసు పత్రికి తీసుకెల్లేరు..." అంటూ ఇల్లు తుడుస్తోంది.


"అరే! పాపం! పెద్దావిడ కూడాను. కష్టమే!"

"ఆదేనండి! ఏటో ఆ ఇంటివోరు సే బాగా నేదు..." మల్లమ్మ ఏదో ఇంకా వాగుతూనే వుంది...

నాకు చిదంబరంగారి రూపం కళ్ళకి కనబడు తోంది- పళ్ళు బిగించి 'ఆయన్ని ఏం చేసినా... పాపంలేదు'- అనుకున్నాను...

తొమ్మిదింటికల్లా తయారై...ఇంటికి తాళం వేసి చిదంబరంగారి ఇంటికివెళ్ళేను -వరండాలో ఆ కుర్రాడు-నవ్వుతూ- "మల్లీ తెచ్చేవా బిస్కత్తులు ఏవీ?" అంటూ దగ్గరికి వచ్చాడు-

ఏడవలేని నవ్వులా ఓ చిన్న నవ్వు వాడిమీద విసిరి- "మీ అమ్మగారు ఆస్పత్రిలో వున్నారా?




మరి ఇంట్లో మీ అక్కయ్యవుందా?" అనడిగేను.

"ఊహూ! అక్క...అన్న...అమ్మఆస్పత్రిలో వున్నాలు. నాన్నాలు గదిలోవున్నాలు...అదిగో అక్కడ!" వేలుపెట్టి మూసివున్న గది తలుపుల వైపు చూపేడు.


దౌర్భాగ్యుడు ఇంట్లోనే వున్నాడన్నమాట!

తలుపులు నెట్టేను—

స్థాణువులా నిలబడిపోయేను.

చిదంబరంగారు కుర్చీలో కూర్చుని టేబులు మీదకి వాలి... కదిలి కదిలి ఏడుస్తున్నారు— చిన్నపిల్లాడిలా ఏడుస్తున్నారు...వెక్కిళ్ళు పెడు తున్నారు... గబగబా దగ్గరికివెళ్ళి వీపుమీద చేయి వేసి- "చిదంబరంగారూ, ఏమిటిదీ?-" అన్నాను మందలింపుగా.

"నువ్వా బాబూ! విన్నావా? మా ఆవిడకి కాలు ఫ్రాక్చర్ అయింది. హాస్పటల్‌లో ఆర్నెల్లు వుం డాలి! కానీ అది లేకుండా నేను ఇంట్లో వుండ లేనయ్యా! అది ఇంట్లోవుంటే నాకెంతో ధైర్యం! అందుకే నేను బతకగల్గుతున్నాను. పెద్దకోడలు- మావాడు సంసారానికి పనికిరాడని వదిలేసి పోయింది. మా భారతి అమాయకురాలు- పెళ్ళై ఇద్దరు పిల్లల తండ్రైన రాజు- భార్యపోయిందని



కృతజ్ఞతలు

"అమ్మా, అమ్మా! టి.వి. ఎనౌన్సర్ అస్తమానూ నమస్కారం చేస్తుంది ఎందుకే?"

"వాళ్ళు ప్రసారం చేస్తున్న చెత్త కార్యక్రమాలన్నీ శ్రద్ధగా చూస్తున్నందుకు!"

రేమిళ్ళ
హైదరాబాద్

మళ్ళీ పెళ్ళి కోసం... మా భారతిని ప్రేమించా నంటూ ముందుకు వచ్చాడు- నేనివ్వనన్నాను. ఆ వెధవ చెడతాగి...నీకోసమే నేను ఆత్మహత్య చేసుకుంటున్నానని ఉత్తరం రాసి చచ్చేడు.. వెర్రి పిల్ల...నిజమేననుకుంటుంది! ఇంక మా రెండో వెధవ చవటాయి! ఇంక ఏంచేయను చెప్పు! మా ఆవిడ వుందే అది దేవత! అది లేకపోతే నేను ఒక్క క్షణం ఇంట్లో ఉండలేనయ్యా! నాకు పని వాళ్ళమీద నమ్మకంలేదు..." అంటూ ముఖం కప్పుకుని భోరున ఏడ్చేరు... •

ఆ సమయంలో ఏ భాషకి అందని అవ్యక్తమైన ప్రేమాభిమానం ఆయన మీద కలిగింది! అంతటి భారీ విగ్రహం-పిట్టలాంటి భార్యకోసం...కుళ్ళి కుళ్ళి ఏడుస్తున్నాడు...ఎంత విచిత్రం?

ఆర్తిగా ఆయన్ని దగ్గరగా చుట్టుకుని ఎన్నో విధాల ఓదార్చేను—

*    *    *

ఆర్థోపెడిక్ హాస్పటల్‌కి దగ్గర్లో ఇల్లు చూసు కుని-ఆఫీసుకి సెలవుపెట్టి ఆ ఇల్లు ఖాళీ చేసేరు, చిదంబరంగారు...

అమ్మ, సునందల నుంచి ఉత్తరాలు వస్తు న్నాయి.

మల్లమ్మ మరొక ఇంటి సమాచారాలు చేరవేస్తూ పనికిమాలిన మొగుణ్ణి వెనకేసుకొస్తూ-పది... ఐదు పట్టుకెళుతూనే వుంది!

నేను సైన్సు పాఠాల్ని చెప్తూనే వున్నాను.

పక్క ఇంటివైపు చూసినప్పుడు - ఓచిన్న నిట్టూర్పు విడుస్తాను, అంతే!!

మామగారు ...బాబు పుట్టేడన్న టెలిగ్రాం ఎప్పుడు ఆస్తారా అని ఎదురు చూస్తూ...నేనుకొని తెచ్చిన డైరీలో- మొదటి పేజీలో రాసినవాక్యాల్ని నిర్లిప్తంగా చూస్తూ "జీవితంలో అమూల్యమైన వాటినే...రాసుకోవాలి" అనుకుంటున్నప్పుడు...

"ఈ సృష్టిలో మానవులకన్నా వింతజీవులు మరెవరూ ఉండరు!! చరిత్ర పుటల్లో...ఎన్నో సాక్ష్యాధారాలు వున్నాయి!"-అని నవ్వుకుంటూ వుంటాను.